
# టైమ్స్


E-Magazine from T-SAT NETWORK

ఆగస్టు 2026

Vol. VIII, Issue 41


## Awareness for Police Recruitment



















## General Lives









టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్లీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

# టైమ్స్

T-SAT E-Magazine from T-SAT NETWORK

ఇ-మ్యాగజైన్





TSAT.TV
AUGUST 2026
Vol. VIII, Issue 41
http:softnet.telangana.gov.in


## డిగ్రీ ఉంది.. నైపుణ్యాలు ఎక్కడ?



చదువుకుంటే ఉద్యోగం.. డిగ్రీ వస్తే భవిష్యత్తు.. ఇది నిన్నటి నమ్మకం. కానీ నేటి పరిస్థితులు దాన్ని ప్రశ్నిస్తున్నాయి. దేశంలో ఏటా లక్షలాది మంది పట్టాలు పొందుతున్నా, అందరికీ ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాలు ఉండడం లేదు. గత దశాబ్దంగా కేంద్రంలో ఉద్యోగాల భర్తీ మందగించడం, ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పెరగడం గ్రాడ్యుయేట్లను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసున్న 8.7 కోట్ల మంది యువత విద్య, ఉద్యోగం, శిక్షణలో లేకపోవడం ఆందోళన కలిగించే వాస్తవం. మరోవైపు ఉద్యోగ ప్రపంచం వేగంగా మారుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. అందుకే దేశవ్యాప్తంగా 1.5 లక్షల మంది యువతకు AI, క్లౌడ్ నైపుణ్యాల్లో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సమస్య ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడం మాత్రమే కాదు. ప్రైవేటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలకు, యువతలో ఉన్న నైపుణ్యాలకు మధ్య అంతరం పెరుగుతోంది. ఇకపై డిగ్రీ ఒక్కటే అర్హత కాదు. నేర్చుకునే సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, నిరంతరం కొత్తది నేర్చుకునే తత్వమే యువతకు నిజమైన పెట్టుబడి. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఈ అంతరాన్ని తీర్చేందుకు విద్యారంగంలో సంస్కరణలు చేపడుతోంది. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు, భవిష్యత్తులో డిమాండ్ ఉండే బ్లూ కాలర్ ఉద్యోగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం దేశీయ, అంతర్జాతీయ ప్రతిష్ఠాత్మక సంస్థలను రాష్ట్రానికి ఆహ్వానిస్తోంది. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన దేశం. ఆ యువశక్తి జనాభా గణాంకంగా మిగలకుండా ఆర్థిక శక్తిగా మారాలంటే తరగతి గది నుంచే ఉద్యోగ ప్రపంచానికి దారి వేయాలి. విద్యకు నైపుణ్యాన్ని, నైపుణ్యానికి ఉపాధిని అనుసంధానించాలి. పట్టా ఇచ్చే విద్య నుంచి.. జీవితాన్ని నిర్మించే విద్య వైపు అడుగులు వేయాల్సిన సమయం ఇదే.


బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి
సీఈవో టి-సాట్



- అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాలు: గైడెన్స్ క్లాసులు
- పరీక్ష ఏదైనా కంటెంట్ అందించడమే టి-సాట్ లక్ష్యం
- ఆర్ఆర్‌బీ లోకోపైలట్ పోటీ పరీక్షలపై టి-సాట్ పాఠాలు
- కరెంట్ అఫైర్స్: జూలై 2026 నెల జాతీయ, అంతర్జాతీయ అంశాలు
- ఉద్యోగార్థుల కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండె కవాటాన్ని మార్చవచ్చా?
- మనోమిత్ర: చిన్న సమస్య – పెద్దకోపం! ఎందుకింత ఆవేశం?
- రైతుమిత్ర: వానాకాలం జొన్నపంట సాగు – మేలైన యాజమాన్య పద్ధతులు
- చరిత్రలో ఈ రోజు: ఈ వారం తేదీల విశేషాలు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


## విద్యా, ఉద్యోగ వార్తలు

### పోలీస్ ఉద్యోగాలకు 7,437 పోస్టులు.. దరఖాస్తులకు సెప్టెంబర్ 9 వరకు గడువు



హైదరాబాద్: తెలంగాణ పోలీసు నియామక మండలి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ పోలీసు నియామక ప్రక్రియలో ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పోలీసు కానిస్టేబుల్, ఎస్ఐ, ప్రత్యేక రక్షణ దళం, అగ్నిమాపక, జైళ్ల శాఖ, డ్రైవర్, మెకానిక్, వేలిముద్రల విభాగం సహాయ ఎస్ఐ తదితర 7,437 పోస్టులకు ఆగస్టు 19న దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 9 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం ఆగస్టు 14న వయోపరిమితిలో సడలింపు ఇవ్వడంతో మండలి ఆగస్టు 15న సవరించిన ప్రకటన విడుదల చేసింది. ప్రాథమిక రాత పరీక్ష, శారీరక కొలతలు–దక్షత పరీక్ష, తుది రాత పరీక్షల ద్వారా ఎంపిక ఉంటుంది.

### TGPSC AEE

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 08

### RRB

రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న...

Continued on page 06

### MANOMITHRA

చిన్న సమస్యకే పెద్ద కోపం రావడానికి కారణాలు, కోపాన్ని నియంత్రించుకునే మార్గాలపై డాక్టర్ వెంకట....

Continued on Page 13

### AROGYAMITHRA

ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండె కవాటాల సమస్యలకు చికిత్స చేసే ఆధునిక విధానాలపై Senior Interventional Cardiolgi...

Continued on page 12

### RAITHUMITHRA

ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జొన్న సాగు అనుకూలమని వివరిస్తూ, దాని ప్రాముఖ్యత గురించి...

Continued on page 13

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్యానిధి.. 350 మందికి అవకాశం



హైదరాబాద్: విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకం ద్వారా మరో అవకాశం కల్పించింది. 2026 ఫాల్ సెషన్‌కు 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుండగా, ఇందులో 250 సీట్లు బీసీలకు, 100 సీట్లు ఈబీసీలకు కేటాయించారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు, వయసు 35 ఏళ్లలోపు ఉండటంతో పాటు సంబంధిత విద్యార్హతలు, విదేశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశం, నిర్ణీత భాషా పరీక్షల అర్హతలు ఉండాలి. ఎంపికైన వారికి పథకం నిబంధనల ప్రకారం గరిష్ఠంగా రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం, ఒకవైపు విమాన ప్రయాణం, వీసా ఛార్జీల సహాయం అందుతుంది.

## ఎంబీబీఎస్ ప్రవేశాలకు తొలి విడత ప్రవేశాల వివరాలు విడుదల



వరంగల్: తెలంగాణలో 2026–27 వైద్య విద్యా ప్రవేశాల్లో భాగంగా కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్ ప్రవేశాలకు తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించింది. ఆగస్టు 24న తాత్కాలిక మెరిట్ జాబితా, 25న ప్రత్యేక కేటగిరీల అర్హత జాబితాలు ప్రకటించగా, ఆగస్టు 28న తుది మెరిట్ జాబితాతో పాటు కళాశాలల వారీ సీట్ల వివరాలు, వెబ్ ఆప్షన్ల నోటిఫికేషన్ విడుదలయ్యాయి. అర్హత సాధించిన అభ్యర్థులు నిర్ణీత గడువులో తమకు కావాల్సిన కళాశాలలు, కోర్సులకు ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు నమోదు చేయాలి.

## ఎంబీఏ, ఎంసీఏ మేనేజ్‌మెంట్ కోటా జాబితాల సమర్పణకు గడువు పొడిగింపు



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేటు ఉన్నత విద్యా సంస్థల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ, ఎంసీఏ మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు సంబంధించిన విద్యార్థుల జాబితాలు, పత్రాలను సమర్పించే గడువును తెలంగాణ ఉన్నత విద్యామండలి పొడిగించింది. ఆగస్టు 29న ఈ మేరకు తాజా ప్రకటన విడుదల చేసింది. ఇదే విధంగా ఎంఈ, ఎంటెక్ కోర్సుల మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాల జాబితాల సమర్పణకు కూడా గడువు పొడిగించింది. కాలేజీలు మండలి సూచించిన విధంగా ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌లోడ్ చేసి, అవసరమైన హార్డ్ కాపీలను సమర్పించాలి.

## బీఆర్క్ మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలకు మార్గదర్శకాలు



హైదరాబాద్: 2026–27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు అన్‌ఎయిడెడ్ ఆర్కిటెక్చర్ కళాశాలల్లో బీఆర్క్ మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాల నిర్వహణకు తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆగస్టు 28న మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రవేశాల నిర్వహణ, అర్హతలు, సీట్ల కేటాయింపు, విద్యార్థుల వివరాల సమర్పణకు సంబంధించిన నిబంధనలను అందులో పేర్కొంది. సంబంధిత కళాశాలలు మండలి నిర్దేశించిన విధానంలోనే ప్రవేశాలను నిర్వహించి, విద్యార్థుల వివరాలను అధికారిక వ్యవస్థలో నమోదు చేయాల్సి ఉంటుంది.

"పుస్తకం గొప్పతనం అందులో ఉన్న విషయం మీద ఆధారపడదు, అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది" - గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ ప్రవేశాలకు గడువు 31 వరకు పొడిగింపు



హైదరాబాద్: తెలంగాణలో ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ కోర్సుల్లో 2026–27 ప్రవేశాల తుది దశ ఆన్‌లైన్ నమోదు, ధ్రువపత్రాల పరిశీలనకు గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారు. గేట్, జీప్యాట్‌తో పాటు పీజీఈసెట్ అర్హత కలిగిన అభ్యర్థులు నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియలో పాల్గొనవచ్చు. అభ్యర్థులు నమోదు, ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసిన అనంతరం అందుబాటులో ఉన్న సీట్లకు సంబంధించిన తదుపరి కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొనాలి.

## బీఈడీ ప్రవేశాలకు తుది దశ నమోదు నేటి నుంచి

హైదరాబాద్: తెలంగాణలో బీఈడీ కోర్సుల్లో 2026–27 ప్రవేశాలకు సంబంధించిన రెండో, తుది దశ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ ఆగస్టు 29 నుంచి ప్రారంభమైంది. సెప్టెంబర్ 3 వరకు అభ్యర్థులు నమోదు చేసుకోవచ్చు. విద్యాశాస్త్ర ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలన, వెబ్ ఆప్షన్ల ప్రక్రియలో పాల్గొనాల్సి ఉంటుంది. తుది దశలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఈ ప్రక్రియ చేపట్టారు.




## పాలిటెక్నిక్ విద్యపై కమిటీ.. ఆధునీకరణ, లేటరల్ ఎంట్రీపై అధ్యయనం



హైదరాబాద్: తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యకు సంబంధించి కొనసాగుతున్న చర్చల నేపథ్యంలో విద్యా నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశారు. పాలిటెక్నిక్ విద్య ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఉందా, దాని ఆధునీకరణ ఎలా ఉండాలి, డిప్లొమా విద్యార్థులకు ఇంజినీరింగ్‌లోకి లేటరల్ ఎంట్రీ తదితర అంశాలను కమిటీ పరిశీలించనుంది. పరిశ్రమ అవసరాలు, విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు, సాంకేతిక విద్య భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సూచనలు చేయనుంది. ఈ అంశంపై విద్యార్థుల్లోనూ, విద్యా వర్గాల్లోనూ చర్చ కొనసాగుతోంది.

## అణు ఇంధన శాఖలో 538 అప్రెంటిస్ అవకాశాలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అణు ఇంధన సముదాయంలో ఏడాది అప్రెంటిస్ శిక్షణకు డిప్లొమా, ఇంజినీరింగ్ పట్టభద్రులు, ఐటీఐ ఉత్తీర్ణుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఆగస్టు 27న ప్రకటనలు వెలువడ్డాయి. డిప్లొమా, ఇంజినీరింగ్ అర్హతలున్న వారికి 106, ఐటీఐ అర్హత ఉన్నవారికి 432 శిక్షణ స్థానాలు అందుబాటులో ఉన్నాయి. సంబంధిత సాంకేతిక విభాగాల్లో శిక్షణ పొందేందుకు అర్హత ఉన్న యువతకు ఇది అవకాశం. దరఖాస్తులు నిర్దేశిత అప్రెంటిస్‌షిప్ వ్యవస్థ ద్వారా స్వీకరిస్తారు.



## ఐఐటీ హైదరాబాద్‌లో పరిశోధన ఉద్యోగాలకు దరఖాస్తులు



హైదరాబాద్: ఐఐటీ హైదరాబాద్‌లో వివిధ పరిశోధన ప్రాజెక్టులకు సంబంధించి జూనియర్ పరిశోధకులు, పరిశోధన సహాయకులు, ప్రాజెక్టు సిబ్బంది నియామక ప్రక్రియ కొనసాగుతోంది. ఆగస్టు 25న కార్బన్ ప్రయోగశాలలో రెండు పోస్ట్ డాక్టరల్ ఫెలో పోస్టులకు ప్రకటన వెలువడగా, ఆగస్టు 19న ప్రాజెక్టు మేనేజర్, ప్రాజెక్టు అటెండెంట్ పోస్టులకు, ఆగస్టు 17న జూనియర్ ప్రాజెక్టు అసిస్టెంట్ పోస్టుకు ప్రకటనలు వెలువడ్డాయి. పరిశోధన రంగానికి అనుగుణంగా పీహెచ్‌డీ, బీటెక్, ఎంటెక్ తదితర విద్యార్హతలు కోరుతున్నారు.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved.
Continuation...

## రైల్వే ఎన్టీపీసీ అండర్‌గ్రాడ్యుయేట్ ఫలితాలు విడుదల



న్యూఢిల్లీ: రైల్వే నియామక బోర్డు నిర్వహించిన ఎన్టీపీసీ అండర్‌గ్రాడ్యుయేట్ తొలి దశ కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఫలితాలను ఆగస్టు 24న విడుదల చేసింది. 2025 నియామక ప్రకటన కింద జరిగిన ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తదుపరి ఎంపిక దశకు వెళ్తారు. ప్రాంతాల వారీగా ఫలితాలు, కటాఫ్ మార్కులు, తదుపరి ప్రక్రియ వివరాలను సంబంధిత రైల్వే నియామక బోర్డు వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచారు.

## ఐబీపీఎస్ క్లర్క్ దరఖాస్తులకు గడువు పొడిగింపు.. 11,403 పోస్టులు




ముంబయి: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ పోస్టుల భర్తీకి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్ చేపట్టిన నియామకానికి దరఖాస్తుల గడువును ఆగస్టు 28 వరకు పొడిగించారు. దేశవ్యాప్తంగా 11,403 పోస్టులు ఈ నియామకంలో ఉన్నాయి. డిగ్రీ అర్హత కలిగిన అభ్యర్థులు ప్రాథమిక, ప్రధాన పరీక్షల ద్వారా ఎంపిక కానున్నారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 24

- మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ న్యూయార్క్‌లో విండో 95 ను ప్రారంభించింది – 1995
- దాశరథి రంగాచార్య పుట్టినరోజు (ప్రసిద్ధి సాహిత్య రచయిత మరియు తెలంగాణ సాయుధ దళాల పోరాట యోధుడు) – 1928
- తెలుగు సినిమా నటీమణి అంజలీదేవి పుట్టినరోజు – 1927
- భారతీయ శాస్త్ర పరిశోధకుడు హోమీ సేత్నా జన్మదినం - 1923

## 7437 ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల అవగాహనా తరగతులు




రాష్ట్రంలో నోటిఫికేషన్ వెలువడిందంటే దానికి సర్వ సన్నాహాలతో టిసాట్ నెట్వర్క్ సిద్ధంగా ఉంటుంది. అలా 7437 పోస్టులతో వెలువడిన ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు పూర్తి డిజిటల్ మెటీరియల్ని సిద్ధం చేసింది. అర్థమేటిక్, రీజనింగ్ తో పాటు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ వంటి లాంగ్వేజీలు, శారీరక దారుఢ్య పరీక్షలకు సైతం అవసరమైన సంపూర్ణ గైడెన్స్ తో కూడిన కార్యక్రమాలను గత వారం పాటు లైవ్ ప్రసారాలు చేసింది. దాదాపు 13 సబ్జెక్టులకు సంబంధించిన విషయ నిపుణులతో లైవ్ పాఠ్యాంశాలు చెప్పించడమే కాక, అభ్యర్థుల సందేహాల్ని నివృత్తి చేసింది, ముఖ్యంగా కేవలం గైడెన్సే కాకుండా గత పరీక్షల సరళి, ప్రశ్నల సరళిని తులనాత్మకంగా విశ్లేషిస్తూ ఎలా చదువుతే హై స్కోరింగ్ సాధించి, కేవలం పాయింట్స్ మార్కుల వ్యవధిలో ఉద్యోగం కోల్పోయే ఈ పోటీ పరీక్షలకు సంపూర్ణ గైడెన్స్ అందించింది. వీటితో పాటు పూర్తి సెలబస్ డిజిటల్ రూపంలో తయారుచేసి ప్రసారం చేస్తుంది.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# Telangana Police Recruitment Board

| |
|---|
| TGPRB \| TELANGANA STATE LEVEL POLICE RECRUITMENT BOARD \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS |
| TGPRB \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS \| T-SAT |
| TGPRB (Telangana Police Recruitment Board) \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS \| T-SAT |
| TGPRB (Telangana Police Recruitment Board) \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS \| T-SAT |
| TGPRB (Telangana Police Recruitment Board) \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS \| T-SAT |
| TGPRB (Telangana Police Recruitment Board) \| SI & PCs EXAM PATTERNS & PYQs ANALYSIS \| T-SAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Averages (సరాసరి) (పార్ట్-1) \| TSAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India : Indus Valley Civilization (Part-1) \| TSAT |
| TGPRB - 2026 \| Computer Knowledge - MS Office - MS Word \| TSAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Averages (సరాసరి) (పార్ట్-2) \| TSAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India : Indus Valley Civilization (Part-2) \| TSAT |
| TGPRB - 2026 \| Computer Knowledge - MS Office - MS Excel \| TSAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Ages (వయస్సులు) \| TSAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India : Indus Valley Civilization (Part-3) \| TSAT |
| TGPRB - 2026 \| Computer Knowledge - MS Office - MS Power Point \| TSAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Ratio Proportion (Part-1) \| TSAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India : Aryan Culture (Part-1) \| TSAT |
| TGPRB - 2026 \| Computer Knowledge - Basics Of Hardware & Software \| TSAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Ratio Proportion (Part-2) \| TSAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India: Aryan Culture (Part-2) \| TSAT |
| TGPRB - 2026 \| Computer Knowledge - Database Basics \| TSAT |
| TGPRB - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Ratio Proportion (Part-3) \| T-SAT |
| TGPRB - 2026 \| Indian History (Ancient) - Ancient India: Aryan Culture (Part-3) \| T-SAT |
| TGPRB - 2026 \| Computer Knowledge : Computer Languages - Computing \| T-SAT |

"సంజాయిషీలు ఇచ్చుకుంటూ పోతే సమయం వృథాయే. తెలిసిన వాళ్లకది అవసరం లేదు, తెలియని వాళ్లకి చెప్పనవసరం లేదు" - జార్జ్ బెర్నార్డ్ షా


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

# చరిత్రలో ఈ రోజు ఆగష్టు 25

- ముంబై గేట్ వే ఆఫ్ ఇండియా బాంబు పేలుళ్లలో 52 మంది మరణించారు – 2003
- తెలుగు సాహితీకారుడు సురవరం ప్రతాపరెడ్డి మరణం – 1953
- ప్రసిద్ధ ఉర్దూ కవి, కమ్యూనిస్ట్ నాయకుడు మఖ్దూమ్ మొహియుద్దీన్ మరణం – 1969
- దేవులపల్లి రామానుజ రావు (పాత్రికేయుడు, పత్రికా సంపాదకుడు) పుట్టినరోజు – 1917
- ఆంగ్ల రసాయన శాస్త్రవేత్త మరియు భౌతిక శాస్త్రవేత్త మైకేల్ ఫెరడే మరణం – 1867
- గెలీలియో గెలీలి మొదటి సారిగా తాను తయారు చేసిన టెలిస్కోపు ప్రదర్శించాడు – 1609
- చంద్రునిపై మొట్టమొదట కాలుమోపిన వ్యక్తి నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ మరణం - 2012

## ఆర్.ఆర్.బి.లో టెక్నీషియన్ పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి)లో అధ్వర్యంలో జరుగుతున్న టెక్నీషియన్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో రాత్రి తొమ్మిది నుండి పదకొండు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో అర్థిమెటిక్ ట్రైన్స్, అలిగేషన్స్ పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. జనరల్ సైన్స్ లో ఎలక్ట్రిసిటీ, మాగ్నేటిజం పాఠాలతో పాటు వర్బల్ రీజనింగ్ లో భాగంగా కోడింగ్ – డికోడింగ్, అనలోజి పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Chemical Bonding (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Space Crafts & Space Missions \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Boats And Streams \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Light (Part-4) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Chemical Bond - Concepts \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Government Schemes \| T-SAT |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# RRB - ALP

| |
|---|
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Games Races \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Electricity (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Classification Of Elements(Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : External points Of India, Nicknames Of Rivers \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic : Aligations (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Electricity (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Classification Of Elements (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge: Lakes & Ramsar Sites \| T-SAT |
| RRB - ALP - 2026 \| Quantitative Aptitude - Arithmetic: Alligations (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Magnetism \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry : Periodic Properties \| T-SATA |
| RRB - ALP - 2026 \| General Knowledge: Awards Honours \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Mechanics (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| Verbal Reasoning - Analogy \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry: Hybridization (సంకరీకరణం) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge: Summits & Venues \| T-SAT |
| RRB - ALP - 2026 \| Verbal Reasoning - Alphabet Number Test \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Mechanics (Part-2) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Knowledge : Tribes Of India \| T-SAT |
| RRB - ALP - 2026 \| Verbal Reasoning - Coding & Decoding (Part-1) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science - Physics: Mechanics (Part-3) \| T-SAT |
| RRB - ALP - 2026 \| General Science Chemistry: Metallurgy (Part-1) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## TGPSC AEE (సివిల్, ఎలక్ట్రికల్) పరీక్షలు: ప్రత్యేక అవగాహన తరగతులు




తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధ్వర్యంలో జరుగుతున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం సన్నద్ధం అవుతున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని టి-సాట్ గైడెన్స్ క్లాసులను ప్రసారం చేస్తున్నది. ప్రతీ రోజు నిపుణ ఛానల్ లో ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు, విద్య ఛానల్ లో సాయంత్రం ఆరు నుండి ఎనిమిది గంటల వరకు ప్రసారమైన ఈ వారం పాఠాలను పరిశీలిద్దాం. తెలంగాణ మూవ్మెంట్ లో ఎన్నికల నేపథ్యం, సామాజిక చైతన్యం  పాఠాలపై సమగ్ర విశ్లేషణతో కూడిన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. ఇండియన్ ఎకానమీలో సెంట్రల్ గవర్న్ మెంట్ పాలసీ పాఠాలతో పాటు జనరల్ ఇంగ్లీష్ లో భాగంగా ఇంట్రడక్షన్ అండ్ పార్ట్స్ ఆఫ్ స్పీచ్ పాఠాలపై నిపుణులు అవగాహన కల్పించారు.

## Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology : Space Sector (అంతరిక్ష రంగం) (Part-3) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : 2004 ఎన్నికల పొత్తులు - పరిణామాల \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English : Introduction & Parts Of Speech - Nouns \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian Economy - Central Government Policy (Part-4) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology: Space Sector (అంతరిక్ష రంగం) (Part-4) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations - India & Neighboring Countries (India-China) (P-1) |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: 2009 ఎన్నికల నేపథ్యం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Introduction & Parts of Speech - Pronoun \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology: Space Sector (అంతరిక్ష రంగం) (Part-5) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations - India Pakisthan Relations \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: హైదరాబాద్ ఫ్రీజోన్ వివాదం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Introduction & Parts of Speech - Verbs \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology: Space Sector (అంతరిక్ష రంగం) (Part-6) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations - India - Bangladesh Relations \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement: T-JAC ఆవిర్భావం \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Adverbs \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology: Space Sector (అంతరిక్ష రంగం) (Part-7) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations - India - Afghanisthan India - Srilanka Relations |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : Srikrishna Committee \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Adjectives \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Science & Technology: Space Sector (అంతరిక్ష రంగం) (Part-7) \| T-SAT |


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...


# Assistant Executive Engineer

| |
|---|
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : తెలంగాణ ఉద్యమంలో ఆత్మహత్యలు \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Prepositions (Part-1) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| Indian History : భారతదేశంలోకి యూరోపియన్లు రాక (Part-1) \| T-SAT |
| TGPSC AEE 2026 Paper-I \| International Relations : India - Asian Nations - Nepal, India - Bhutan |
| TGPSC AEE - 2026 PAPER - I \| Telangana Movement : Social Awakening (సామజిక చైతన్యం) \| T-SAT |
| TGPSC AEE - 2026 PAPER - I \| General English: Parts of Speech - Prepositions (Part-2) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 27

- లార్డ్ మౌంట్ బాటన్ (భారత మాజీ వైస్రాయ్) మరణం – 1979
- ఆస్ట్రేలియా క్రికెటర్ డోనాల్డ్ బ్రాడ్‌మాన్ జననం – 1908
- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ మొదటి సంచిక ప్రచురించబడింది – 1955
- ప్రముఖ ఆయుర్వేద మరియు లైంగిక వ్యాధుల నిపుణుడు కంభంపాటి స్వయంప్రకాష్ మరణం – 2010
- హిందీ సినిమా నేపథ్య గాయకుడు ముకేష్ మరణం – 1976

ఒకే వేదికపై సమగ్ర పాఠ్యాంశాలు




ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే అభ్యర్థులు విజయం సాధించాలంటే సరైన పాఠ్యాంశాలను ఎంచుకుని, నిపుణుల మార్గదర్శకత్వంలో ప్రణాళికాబద్ధంగా అధ్యయనం చేయాలి. అయితే వివిధ మాధ్యమాల్లో లభించే సమాచారంలో తమకు అవసరమైన అంశాలను గుర్తించడం కొంత క్లిష్టంగా మారుతుంది. ఈ సందిగ్ధతకు తెరదించుతూ టి-సాట్ "జనరల్ స్టడీస్ ఫర్ ఆల్" కార్యక్రమం ద్వారా నాణ్యమైన పాఠ్యాంశాలను ఒకే వేదికపై అందిస్తోంది. విషయ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన ఈ కార్యక్రమంలో భాగంగా గతవారం ఇంగ్లీష్, తెలంగాణ ఉద్యమం, ఇండియన్ ఎకానమీ, ఇండియన్ పాలిటీ అంశాలపై నిపుణుల బోధనతో తరగతులు ప్రసారమయ్యాయి.

"నేను సత్యమే పలుకుతాను. ఎవరినో సంతృప్తి పరచడం కోసం నా విధి నిర్వహణలో వెన్ను చూపలేను" - సర్దార్ వల్లభాయ్ పటేల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS

| |
|---|
| Indian Economy - Unemployement - Nirudyogamu (Part-1) \| General Studies For All Competitive Exams |
| Indian Polity & Constitution - State Legislature \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General English - Tenses (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Jayabharath Reddy & Sundareshan Committee \| General Studies \| T-SAT |
| Indian Economy - Unemployement (నిరుద్యోగం) (Part-2) \| General Studies for All Competitive Exams |
| General English - Conditional Sentences \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - జీ.వో. 610 (G.O. 610) \| General Studies for All Competitive Exams |
| General English - Question Tags (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Girglani Committee \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General English - Question Tags (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Naxalite Movement (నక్సలైట్ ఉద్యమం) \| General Studies for All CE |
| General English – Noun \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - Uttara Telanganalo Bhuswamya Vyatireka Poratalu \| General Studies for All CE |
| General English - Parts of Speech - Adjectives \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - వివక్షతలకు వ్యతిరేకంగా మేధో స్పందనలు, ఇతరులు \| General Studies for All CE |
| General English - Preposition \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Movement - భువనగిరి సభ , సూర్యాపేట సభ, వరంగల్ డిక్లరేషన్ \| General Studies for All CE |

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 28

- ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రారంభమైంది – 1919
- ప్రముఖ రచయిత, నటుడు మరియు నాటక కర్త భమిడిపాటి కామేశ్వరరావు మరణం – 1958
- భాగ్యశ్రీ సాతే చెస్‌లో గ్రాండ్ మాస్టర్‌గా నిలిచిన తొలి మహిళ – 1986
- ఫేస్‌బుక్ ముఖ్య ఆపరేటింగ్ అధికారిణి షెరిల్ శాండ్‌బర్గ్ జననం – 1969
- డి.వి.నరసరాజు (రంగస్థల నటుడు, రచయిత మరియు దర్శకుడు) మరణం – 2006

"నేను సత్యమే పలుకుతాను. ఎవరినో సంతృప్తి పరచడం కోసం నా విధి నిర్వహణలో వెన్ను చూపలేను" - సర్దార్ వల్లభాయ్ పటేల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

EMPLOYMENT News




ఈ వారం విడుదలైన ముఖ్య ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవే.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్, ఇండియా పోస్టల్ డిపార్ట్మెంట్ రిక్రూట్ మెంట్ తదితర సంస్థల్లో పలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి. వీటికి సంబంధించిన వివరాలు

## EMPLOYMENT NEWS

- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ – ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ లో అసిస్టెంట్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ పోస్టులు
- ఇండియా పోస్టల్ డిపార్ట్మెంట్ రిక్రూట్ మెంట్ లో గ్రామీణ్ దక్ సేవక్ (GDS), బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (BPM), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (ABPM) పోస్టులు
- గోవా - ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో ప్రొఫెసర్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ తదితర పోస్టులు

తాజా పరిణామాలపై టి-సాట్ కరెంట్ అఫైర్స్




టి-సాట్ కరెంట్ అఫైర్స్ కార్యక్రమం ద్వారా ఉద్యోగార్థులు, విద్యార్థులకు సమకాలీన అంశాలపై అవగాహన కల్పిస్తోంది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, తెలంగాణ విశేషాలు, ముఖ్యమైన దినోత్సవాలు, ప్రభుత్వ పథకాలు, అవార్డులు, క్రీడలు వంటి అంశాలను సులభంగా వివరిస్తోంది. ఇందులో భాగంగా గతవారం జూలై 2026 లోని ముఖ్యమైన జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రసారం చేసింది.


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర: ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండె కవాటాన్ని మార్చవచ్చా?



ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండానే గుండె కవాటాల సమస్యలకు చికిత్స చేసే ఆధునిక విధానాలపై Senior Interventional Cardiologist Dr. Gokul Reddy Mandalaతో చర్చ జరిగింది. కవాటాలు సరిగా పనిచేయకపోతే ఆయాసం, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, కాళ్ల వాపు వంటి సమస్యలు రావచ్చని వివరించారు.గుండె కవాటాల పనితీరు, అవి దెబ్బతిన్నప్పుడు కనిపించే లక్షణాలు, Aortic Stenosis, Mitral Regurgitation వంటి సమస్యల గురించి డాక్టర్ వివరించారు. వీటిని ముందుగానే గుర్తించడంలో Echo పరీక్ష ప్రాధాన్యతను కూడా చర్చించారు. ప్రతి రోగికి వెంటనే ఆపరేషన్ అవసరం ఉండదని, కొన్ని పరిస్థితులను మందులతో నియంత్రించవచ్చని తెలిపారు. ఓపెన్ హార్ట్ సర్జరీ లేకుండా catheter ద్వారా కవాటానికి చికిత్స చేసే విధానాలను కూడా వివరించారు.TAVI/TAVR ద్వారా దెబ్బతిన్న Aortic Valve స్థానంలో కొత్త కవాటాన్ని గుండెను తెరవకుండానే అమర్చే విధానం గురించి చర్చించారు. ఈ చికిత్స ఎవరికి ఉపయోగపడుతుంది, వయసు ఒక్కటే నిర్ణయాత్మక అంశం కాదని, యువకులు మరియు Bicuspid Aortic Valve ఉన్నవారిలో దీన్ని ఎప్పుడు పరిగణించవచ్చో వివరించారు. TAVIకి ముందు CT Scan, Echo వంటి పరీక్షల అవసరాన్ని కూడా తెలిపారు. కొన్ని సందర్భాల్లో Open Heart Surgeryనే మెరుగైన ఎంపికగా ఎందుకు పరిగణించాల్సి వస్తుందో, TAVI తర్వాత కవాటం పనితీరు, భవిష్యత్తులో Valve-in-Valve చికిత్స అవసరమయ్యే పరిస్థితులగురించిచర్చించారు.TEER చికిత్స ద్వారా Mitral Valve leakageను clipతో తగ్గించే విధానం, ఇది ఉపయోగపడే పరిస్థితులు, చికిత్స తర్వాత కూడా కొన్ని సందర్భాల్లో Open Heart Surgeryఅవసరమయ్యేఅవకాశాలగురించివివరించారు.TAVI, TEER తక్కువ ఇన్వేసివ్ విధానాలైనా, stroke, bleeding, infection, heart rhythm problems వంటి ప్రమాదాలు ఉండవచ్చని తెలిపారు. చికిత్స తర్వాత సాధారణ జీవితానికి తిరిగి రావడం, మందులు లేదా blood thinners అవసరమయ్యే కాలం గురించి కూడా చర్చించారు.

చివరగా, ప్రతి వృద్ధుడికి TAVI సరైన చికిత్స కాదని, రోగి వయసు, కవాటం సమస్య, ఇతర ఆరోగ్య పరిస్థితులు, పరీక్షల ఫలితాలను పరిశీలించిన తర్వాత TAVI, TEER లేదా Open Heart Surgeryలో సరైన విధానాన్ని వైద్యులు నిర్ణయిస్తారని వివరించారు.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 29

- పాప్ గాయకుడు మైఖేల్ జాక్సన్ జననం – 1958
- జాతీయ క్రీడా దినోత్సవం
- ప్రముఖ భారత హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ పుట్టినరోజు – 1905
- కాజీ నజ్రుల్ ఇస్లాం (బెంగాలీ విప్లవాత్మక రచయిత) మరణం – 1976
- తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి జననం – 1863
- తెలుగు భాషా దినోత్సవము
- అణు పరీక్షలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం – 2009
- రాజీవ్ గాంధీ ఖేల్ రత్న అవార్డును సచిన్ టెండూల్కర్ అందుకున్నారు – 1998
- కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే జన్మదినం – 1926
- తెలుగు చలనచిత్ర నటి మరియు నేపథ్యగాయని రావు బాలసరస్వతీ దేవి జననం – 1928
- చంద్రయాన్ -1 మిషన్ ముగిసింది – 2009

“ఎదుటి వారిపై అసూయ పడుతున్నామంటే అది మన ఆరోగ్యానికి చేటని గ్రహించాలి” - అబ్రహం లింకన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: చిన్న సమస్య-పెద్ద కోపం! ఎందుకింత ఆవేశం?




చిన్న సమస్యకే పెద్ద కోపం రావడానికి కారణాలు, కోపాన్ని నియంత్రించుకునే మార్గాలపై డాక్టర్ వెంకట సుబ్బయ్యచెన్నంశెట్టిగారువివరంగాచర్చించారు.చిన్న చిన్న విషయాలకే కోపం, చిరాకు, ఆవేశం రావడానికి గల కారణాలపై డాక్టర్ వెంకట సుబ్బయ్య చెన్నంశెట్టి గారు చర్చించారు. కోపం సహజమైన భావోద్వేగమే అయినప్పటికీ, అది తరచూ ఎక్కువగా వస్తూ నియంత్రించుకోలేని స్థితికి చేరితే సమస్యగా మారే అవకాశం ఉందని చర్చలో ప్రస్తావించారు. కోపం వెనుక భయం, బాధ, ఒత్తిడి, అవమానం వంటి భావాలు కూడా ఉండవచ్చనేఅంశాన్నిపరిశీలించారు.నిద్రలేమి, ఉద్యోగ ఒత్తిడి, ఆర్థిక మరియు కుటుంబ సమస్యలు, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ వాడకం వంటి అంశాలు చిరాకు మరియు ఆవేశాన్ని పెంచుతున్నాయా అనే విషయాలను కూడా చర్చించారు. కోపం వచ్చిన సమయంలో వెంటనే స్పందించడం వల్ల సమస్యలు పెరగవచ్చని, కొద్దిసేపు ఆగి స్పందించడం ఉపయోగకరంగా ఉంటుందా అనే అంశంపై కూడా చర్చ జరిగింది. కోపాన్ని అణచిపెట్టుకోవడం, ఆరోగ్యకరంగా వ్యక్తపరచడం మధ్య తేడాలను కూడా చర్చించారు. తరచూ అరవడం, వస్తువులు విసరడం, ఇతరులను కొట్టడం వంటి ప్రవర్తనలు తీవ్రమైన కోప సమస్యలకు సంకేతాలా అనే విషయాన్ని పరిశీలించారు. తల్లిదండ్రుల కోపం పిల్లలపై చూపే ప్రభావం, పిల్లలు తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరించే అవకాశం, భార్యాభర్తల మధ్య చిన్న విషయాలు పెద్ద గొడవలుగా మారకుండాతీసుకోవాల్సినజాగ్రత్తలగురించికూడాచర్చించారు.కోపాన్ని తగ్గించుకోవడానికి 10 వరకు లెక్కించడం, కొద్దిసేపు అక్కడి నుంచి దూరంగా వెళ్లడం, శ్వాస వ్యాయామాలు, ధ్యానం, వ్యాయామం వంటి పద్ధతులు ఎంతవరకు ఉపయోగపడతాయనే అంశాలపై కూడా చర్చ జరిగింది. కోపాన్ని పెంచే పరిస్థితులను ముందుగానే గుర్తించడం, ఎదుటివారిని నిందించకుండా మన భావాలను సరిగ్గా వ్యక్తపరచడంవంటిమార్గాలనుకూడాచర్చించారు.అలాగే, తరచూ కోపం రావడం వల్ల రక్తపోటు, గుండె ఆరోగ్యం, నిద్రపై ప్రభావం ఉంటుందా, కోపం కారణంగా కుటుంబ సంబంధాలు, ఉద్యోగం, స్నేహాలు దెబ్బతింటే ఎప్పుడు క్లినికల్ సైకాలజిస్ట్‌ను సంప్రదించాలి, కోపాన్ని నియంత్రించుకోవడానికి ఎలాంటి థెరపీ ఉపయోగపడుతుంది వంటి ముఖ్యమైన అంశాలను కూడా చర్చించారు. చివరగా, కోపాన్ని తగ్గించుకోవడానికి ప్రేక్షకులు రోజువారీ జీవితంలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలపై చర్చతో డిబేట్ ముగిసింది.

## చరిత్రలో ఈ రోజు ఆగష్టు 30

- పరమాణు కేంద్రక నమూనాను కనుగొన్న భౌతిక శాస్త్రవేత్త ఎర్నెస్ట్ రూథర్‌ఫోర్డ్ జననం – 1871
- ప్రముఖ పారిశ్రామికవేత్త, బిర్లా గ్రూపుల అధినేత కృష్ణ కుమార్ బిర్లా మరణం – 2008
- ఎస్.టి.ఎస్ -41-డి డిస్కవరీ స్పేస్ షటిల్ తన మొదటి ప్రయాణాన్ని మొదలు పెట్టి రోదసీలోనికి వెళ్ళింది – 1984

## రైతుమిత్ర: వానాకాలం జొన్నపంట సాగు – మేలైన యాజమాన్య పద్ధతులు



ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జొన్న సాగు అనుకూలమని వివరిస్తూ, దాని ప్రాముఖ్యత గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. వై. భారతి తెలియజేశారు. ఈ వారం టి - సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని వానాకాలం జొన్నపంట సాగు – మేలైన యాజమాన్య పద్ధతులు అనే అంశంపై మాట్లాడుతూ జొన్న యొక్క రకాలు, ప్రయోజనాల గురించి తెలిపారు. అలాగే జొన్న పంటకు అనుకూలమైన నేలల గురించి తెలిపారు. జొన్న పంటలో వచ్చే తెగుళ్లు, కీటకాల నివారణ చర్యలు, విత్తనాల ఎంపిక, విత్తనోత్పత్తి, విత్తే దూరం, కలుపు నివారణలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, జాగ్రత్తల గురించి తెలియజేశారు. జొన్న పంట ద్వారా అధిక దిగుబడి సాధించాలంటే ఏం చేయాలో తెలుపుతూ, సరైన ఎరువులను వినియోగించడం ద్వారా రైతులు ఎక్కువ లాభం పొందవచ్చన్నారు.

"చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది" - రూజ్‌వెల్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

### వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఆగష్టు 31st

RYTHUMITRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 03rd

MANOMITHRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 04th

AAROGYAMITRA

04:00PM – 05:00PM

సెప్టెంబర్ 05th

VYAVASAYAM

04:00PM – 05:00PM



"గొప్ప ఆరోగ్య రహస్యం ఏమిటంటే ఆనందంగా పనిచేయడమే" - సరోజినీ నాయుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ప్రత్యేక ప్రసారాలు: నిపుణ

సెప్టెంబర్ 01st HORTICULTURE 04:00PM – 05:00PM

సెప్టెంబర్ 02nd SAGUCHATTALU 04:00PM – 05:00PM

సెప్టెంబర్ 06th Spoorthy 11:00AM – 12:00PM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు TGPSC AEE RECRUITMENT

06:00AM – 06:30AM 06:30AM – 07:00AM

07:00AM – 07:30AM 07:30AM – 08:00AM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

TGPRB - 2026 SI & CONSTABLE SPECILA

07:00PM – 07:30PM 07:30PM – 08:00PM

08:00PM – 08:30PM 08:30PM – 09:00PM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

OSMANIA UNIVERSITY 08:30AM – 10:00AM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL

12:00PM – 01:00PM 03:00PM – 04:00PM

## ప్రత్యేక ప్రసారాలు: విద్య

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

RRB LOCO PILOT EXAM SPECIAL

06:00 AM to 07:00 AM 07:00 AM to 08:00 AM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

TGPRB - 2026 SI & CONSTABLE SPECIAL

08:00AM – 08:30AM 08:30PM – 09:00AM

09:00AM – 09:30AM 09:30AM – 10:00AM

సెప్టెంబర్ 06th

AAROGYAMITHRA 11:00AM - 12:00PM

సెప్టెంబర్ 06th

MANOMITHRA 12:00PM – 01:00PM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

DR. BROAU

01:00PM – 02:00PM

ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు

CURRENT AFFAIRS

02:30PM – 03:00PM

All Rights Reserved.

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM | ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>TGPSC AEE RECRUITMENT<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>07:00PM – 07:30PM 07:30PM – 08:00PM |
| సెప్టెంబర్ 1st - సెప్టెంబర్ 06th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>08:00AM – 08.30AM | ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAM SPECIAL<br>10:00AM - 11:00AM 09:00PM - 10:00PM |
| ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>DR. BRAOU<br>02:00PM – 03:00PM | సెప్టెంబర్ 1st - సెప్టెంబర్ 06th వరకు<br>TRAVEL MANAGEMENT COURSE<br>09:30PM – 10.00PM |
| ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>RRB LOCO PILOT EXAM SPECIAL<br>09:00PM – 10:00PM<br>10:00PM – 11:00PM | ఆగష్టు 31st - సెప్టెంబర్ 06th వరకు<br>OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; Gangadi Sudheer, Manager-Programmes; M. Narsinga Rao, Manager-Graphics/Animation; M.V. Sowjanya, K. Sowjanya

Watch Live

YouTube Subscribe https://www.youtube.com/tsatnetwork

LIKE US ON facebook https://www.facebook.com/tsatnetwork

Follow us on X https://www.x.com/tsatnetwork

SUBSCRIBE NOW

GET IT ON Google Play

DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET